


మంగళవారం 8 జూలై 2025 పేజీలు : 10

# రేషన్ కార్డ్ పేర్లు తొలగింపులో అధికారుల నిర్లక్ష్యం

**ఇటిక్యాల ఎమ్మార్వో ఆఫీస్ లో కింది స్థాయి అధికారులు రేషన్ కార్డుల ఫైల్స్ ఎమ్మార్వో దగ్గరికి తీసుకుపోని వైనం**

**అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలంటున్న ఆయా గ్రామ ప్రజలు**

**రేషన్ కార్డులో పేర్లు తొలగించడానికి రోజులు గడుస్తున్న పట్టించుకొని అధికారులు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 07**: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండల ఎమ్మార్వో ఆఫీసులో కిందిస్థాయి అధికారులు రేషన్ కార్డు పేర్లు తొలగింపు విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారు.గత 10 సంవత్సరాల క్రితం పెళ్లిళుప్రభుత్వంలో ఏ కుటుంబ సభ్యుల కైతే రేషన్ కార్డులు లేవో,ఎక్కువ కుటుంబ సభ్యులు కలిగినవారు వేరు వేరుగా ఉండడానికి కొత్తగా అప్లికేషన్ చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ ఆ ప్రకారమే పాత రేషన్ కార్డులో పేర్లు తొలగించుకోవడానికి ఎమ్మార్వో ఆఫీస్ కి వచ్చి అప్లికేషన్ చేసి అధికారులకు ఇచ్చిపోతే అధికారులు ఆ పేర్లు తొలగింపు విషయంలో నిర్లక్ష్యం చేస్తూ ఉన్నారు. కొత్త రేషన్ కార్డు కొరకు ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకొని అధికారులకు ఇస్తే అధికారులు కొత్త రేషన్ కార్డులను ఆన్లైన్లో చేయడానికి నిర్లక్ష్యం చేస్తున్నారు,పాత రేషన్ కార్డులో ఏ కుటుంబంలో అయితే ఎక్కువ సభ్యులు ఉన్నారో ఆ సభ్యుల పేర్లను తొలగించమని అధికారులకు అప్లికేషన్ ఇచ్చి పోతే అధికారులు పేర్లు తొలగించు విషయంలో రోజులు గడిచిన పేర్లు తొలగించడం లేదు. కాబట్టి పై అధికారులు కిందిస్థాయి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలకు సరైన సమయానికి పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# దున్నేవాడికే భూమి కే టా యించాలి

దున్నే వాడికి భూమి కేటాయించాలని సిపిఐ పార్టీ నాయకులు బాలకిషన్ డిమాండ్ చేశారు. దేవరకద్ర నియోజక వర్గం పరిధిలో చిన్న చింత కుంట మండల పరిధిలోని నెల్లికొండి గ్రామం లో సోమవారం కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా సిపిఐ ఆరవ మహాసభ నిర్వహించారు. నెల్లికొండి గ్రామసభ కి నియోజకవర్గ సిపిఐ పార్టీ బి బాలకిషన్ ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. ఆయన ఆరవ మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ గడిచిన 100 సంవత్సరాల నుండి దున్నేవాడిదే భూమి అంటూ అలనాటి నైజాం పాలకుల వ్యతిరేక పోరాట ఫలిత సాయుధ




# ఆదివాసుల సంక్షేమానికి.. ప్రత్యేక కృషి




**గిరిజనుల ఇంటి కల నెరవేర్చిన ఇంద్రమ్మ ప్రభుత్వం**

**ఐటీడీఏ పరిధిలో 2156 ఇందిరమ్మ గృహాలు మంజూరు**

**గూడు పోయే.. చెంచులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి**

**మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం**

**మాయ మాటలతో గత ప్రభుత్వం పదేళ్ల కాలం వెళ్లదీసింది**

**రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

గిరిజనుల ఆదివాసుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందిరమ్మ పథకంతో చెంచు గిరిజనుల ఇంటి కల సాకారం చేసిన ప్రభుత్వం అని రాష్ట్ర రెవెన్యూ,, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలం కేంద్రంలో ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిగా శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కలెక్టర్ బదాబాద్ సంతోష్ తో కలిసి అచ్చంపేట, కొల్లాపూర్ నియోజక వర్గం లోని వివిధ పెంటలకు చెందిన 536 మంది చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ గృహ రాష్ట్రవ్యాప్తంగా చెంచు గిరినలకు అదనంగా 27 వేల ఇండ్లు పంపిణీ చేయనట్టు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ పథకంతో పేదల చెంచులు గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు.


# జర్నలిస్ట్ ల సమస్యల పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించాలి

**జర్నలిస్ట్ ల  పక్షాన ప్రభుత్వం ఉండాలి**

**ప్రజా సమస్యల పై - 24 గంటలు పనిచేసేది జర్నలిస్ట్ లు**

**జర్నలిస్ట్ ల రీలే దీక్ష కు మద్దత్తు తెలిపిన  ఎడిటర్ ఎం వి రమణ**

**మహబూబ్ నగర్ జూలై 7 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** సమాజ హితం కోసం 24గంటలు పని చేసేది జర్నలిస్ట్ లని, ఎలాంటి సమస్యలైన ప్రభుత్వం జర్నలిస్ట్ ల తరుపున నిలవాలని, వాళ్ళు ఇండ్లు లేక చాలా ఇబందులు పడుతున్నారని అందరికీ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని స్థానిక ఎమ్మెల్యే ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి ని కోరారు. సోమవారం ఎం వి రమణ రిలే దీక్ష కు మద్దత్తు తెలిపి తమ సంపూర్ణ మద్దత్తు ప్రకటించారు.గత 30 ఏళ్ల పైగా జిల్లా కేంద్రం లో వర్కింగ్ జర్నలిస్ట్ లు పనిచేసే వాళ్ళున్నారని, తెలంగాణ ఉద్యమం లో జర్నలిస్ట్ లు కూడా పనిచేసిన విషయం అందరికీ తెలిసిందేని గుర్తు చేశారు. అలాంటి జర్నలిస్ట్ లకు గౌరవంగా  ఇండ్లు ఇవ్వాలని,ఎలాంటి నియమ నిబంధనలు పెట్ట ప్రభుత్వం ను కోరారు.  రిలే దీక్ష లు చేస్తున్న జర్నలిస్ట్ లందరూ పేద జర్నలిస్ట్ లని తెలిపారు. జర్నలిస్ట్ సమస్య ల ఫై  ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ దీక్షలో టి డ్బు జే ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, జిల్లా




అధ్యక్షకార్యదర్శులు వాకిట అశోక్ కుమార్, మొలకల పల్లి గోపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం డి రఫీ,  సీనియర్ జర్నలిస్ట్ ఏముల నరసింహులు,జిల్లా ఉపాధ్యకక్షులు చింత కింది ఆనంద్, రామకృష్ణ, మోయాజ్, సలీం, ఖాజామైనొదీన్, రఘువేందర్, కాబాలి రవిందర్, సుందర్ చారి, మ్యాకలి శ్రీనివాసులు, ఆరగిద్ద అనిల్, లింగగళ్ళ నరససింహులు, చందు, కుమ్మరి రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్ పేర్లు తొలగింపులో నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు

**-ఇటిక్యాల ఎమ్మార్వో ఆఫీస్ లో కింది స్థాయి అధికారులు రేషన్ కార్డుల ఫైల్స్ ఎమ్మార్వో దగ్గరికి తీసుకుపోని వైనం**

**-అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలంటున్న ఆయా గ్రామ ప్రజలు**

**-రేషన్ కార్డులో పేర్లు తొలగించడానికి రోజులు గడుస్తున్న పట్టించుకొని అధికారులు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 07**: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండల ఎమ్మార్వో ఆఫీసులో కిందిస్థాయి అధికారులు రేషన్ కార్డు పేర్లు తొలగింపు విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారు.గత 10 సంవత్సరాల క్రితం పెల్లిళు ప్రభుత్వంలో ఏ కుటుంబ సభ్యుల కైతే రేషన్ కార్డులు లేవో,ఎక్కువ కుటుంబ సభ్యులు కలిగినవారు వేరు వేరుగా ఉండడానికి కొత్తగా అప్లికేషన్ చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ ఆ  ప్రకారమే పాత రేషన్ కార్డులో పేర్లు తొలగించుకోవడానికి ఎమ్మార్వో ఆఫీస్ కి వచ్చి అప్లికేషన్ చేసి  అధికారులకు ఇచ్చిపోతే అధికారులు ఆ పేర్లు తొలగింపు విషయంలో నిర్లక్ష్యం చేస్తూ ఉన్నారు.   కొత్త రేషన్ కార్డు కొరకు ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకొని అధికారులకు ఇస్తే అధికారులు కొత్త రేషన్ కార్డులను ఆన్లైన్లో  చేయడానికి నిర్లక్ష్యం చేస్తున్నారు,పాత రేషన్ కార్డులో ఏ కుటుంబంలో అయితే ఎక్కువ సభ్యులు ఉన్నారో ఆ సభ్యుల  పేర్లను తొలగించమని అధికారులకు అప్లికేషన్  ఇచ్చి పోతే అధికారులు పేర్లు తొలగించు విషయంలో రోజులు గడిచిన పేర్లు తొలగించడం లేదు. కాబట్టి పై అధికారులు కిందిస్థాయి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలకు సరైన సమయానికి పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## లోయర్ మానేరు డ్యాం పరిసరాల్లో కార్యక్రమంలో మొక్కలు నాటిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

**కరీంనగర్ :** వన మహోత్సవంలో భాగంగా  వాకింగ్ ట్రాక్ వద్ద 2 వేలకు పైగా మొక్కలు మహిళలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి,కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గోన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  రాజేంద్ర నగర్ వ్యవసాయ  విశ్వ విద్యాలయంలో మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మన ప్రాంతమంతా పచ్చదనం తో కాలుష్య రహితంగా మంచి వాతావరణంలో ఉండాలంటే మొక్కలు నాటాలి. మనం పిల్లలని పెంచుకునే విధంగా మొక్కలను పెంచుకోవాలి. బర్త్ డే లకు, పెళ్లి రోజులకు, ప్రత్యేక రోజులకు మొక్కలు నాటాలి. ఒక మొక్కను నాటి దానిని పెంచడం ఒక బాధ్యత గా పిల్లలని పెంచినట్టు పెంచాలి. దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యంతో అక్కడ ఉండే పరిస్థితి లేదని అన్నారు. తెలంగాణ లో కాలుష్య రహితంగా ఉండాలని ప్రభుత్వాలు అనేక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. మొక్కలు నాటడానికి వన మహోత్సవం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో వార్డు లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలి. మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలి జిల్లాలో ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలి అందరూ సామాజిక బాధ్యతగా తీసుకొని అందరూ పాల్గొనాలి. రాజకీయ నాయకులు, అధికారులు, మహిళా సంఘాలు మొక్కలు నాటాలి. మొక్కలు నాటేల అధికారులు విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించాని అన్నారు.


## ములుగులో టెన్షన్

**వరంగల్ :** ములుగు జిల్లాలో టెన్షన్ టెన్షన్.. నెలకొంది. కాంగ్రెస్ లబ ఃఖీా వార్‌గా మారింది రమేష్ అనే యువకుడి ఆత్మహత్య. పోటాపోటికి నిరసనలకు పిలుపునిచ్చాయి ఇరుపార్టీలు. దీంతో స్థానికంగా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇందిరమ్మ ఇంటి కోసం రమేష్ అనే వ్యక్తి సూసైడ్ చేసుకోవడం రాజకీయ దుమారం రేపుతున్నది. నేడు బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. ఃఖీాను అడ్డుకునేందుకు చలోములుగుకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. నేడు మంత్రుల పర్యటనతో స్థానికంగా టెన్షన్ వాతావరణం నెలకింది. దీంతో పోలీసులు ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ములుగు జిల్లా వ్యాప్తంగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నారు పోలీసులు. ఈ నెల 31వ తేదీ వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ాఖ శబరీష్ తెలిపారు. నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, ధర్నాల పై నిషేధం విధించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముందస్తుగా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ములుగుకు వచ్చే అన్ని దారులలో ప్రత్యేక పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు.కాగా, ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్కా రమేశ్ (29) హైదరాబాద్‌లో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల ఇంటికి వచ్చిన ఆయన, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో తనపేరు లేకపోవడంపై మనస్థాపం చెందాడు. అధికారులను, స్థానిక నాయకులను సంప్రదించినా చుక్కెదురైంది.

## జడ్చర్ల కు చెందిన ఇద్దరు యువతులు మిస్సింగ్..

**-ఒకరు బురెడ్డిపల్లి బృందావన్ కాలనీ కి చెందిన దీవెన, మరొకరు జడ్చర్ల గౌరీ శంకర్ కాలనీ కి చెందిన వనజ**


**-కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న జడ్చర్ల పోలీసులు**



**జడ్చర్ల : జూలై 7 (ప్రజా జ్యోతి)** ఒకే రోజు  ఇద్దరు అమ్మాయిలు మిస్సింగ్ అయిన ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. ఈ ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో కలకలం రేపుతుంది కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బురెడ్డిపల్లి పరిధిలోని బృందావన కాలనీకి చెందిన దీవెన అనే యువతి అమెజాన్  ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తుంది. విధులు నిర్వహించేందుకుగాను ఆదివారం ఉదయం జడ్చర్ల న్యూ బస్టాండ్ లో షాద్ నగర్ పోయేందుకు గాను బస్సును కుటుంబ సభ్యులు ఎక్కించారు. తీరా చేరుకోవాల్సిన సమయానికి ఆ ప్రాంతానికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ గెలిచిన చోట ఆరా తీసిన యువతి ఆచూకీ తెలియకపోవడంతో  జడ్చర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మరో యువతి జడ్చర్ల లోని గౌరీ శంకర్ కాలానికి  చెందిన వనజ ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతుంది. యువతి కుటుంబ సభ్యులు కూలిపని  నిమిత్తం వెళ్లి  ఆదివారం రాత్రి 8:30 గంటలకు ఇంటికి చేరుకుని చూడగా ఇంట్లో తమ బిడ్డ వనజ కనిపించలేదు దీంతో చుట్టుపక్కల వారితో పాటు బంధుమిత్రులను కుటుంబ సభ్యులు సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఏక్కడ ఆచూకీ సమాచారం తెలియకపోవడంతో పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. జడ్చర్ల పట్టణంలో ఇద్దరు అమ్మాయిలు వేరు వేరు ప్రాంతాల నుంచి ఒకే రోజు మిస్సింగ్ కావడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై  కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ కమలాకర్ తెలిపారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో చరిత్రాత్మక ఘట్టం

**-ఆలేరు గ్రామంలో మొదటి అమర వీరుల స్థూపం ఆవిష్కరణ**



**నాగర్ కర్నూల్ : జులై 07 ప్రజా జ్యోతి**  నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలకపల్లి మండలం ఆలేరు గ్రామంలో నాగర్ కర్నూల్ జిల్లాలో మొట్టమొదటి అమర వీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,శాసన మండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,ప్రొ. కోదండరామ్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,గద్దర్ కూతురు వెన్నెల,మరియు వివిధ హొదాలలో ఉన్న ఛైర్మన్ లు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆశయాలకు ఆకర్షితులై రోజురోజుకు పెరుగుతున్న చేరికలు





**జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు యువత అడుగు**

**జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 07 (ప్రజా జ్యోతి):** జనసేన పార్టీ ఆశయాలు నచ్చి మఖ్తల్ నియోజకవర్గంలో గ్రామాలలో స్వచ్ఛందంగా జనసేన పార్టీలోకి చేరి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు యువకులు ఇతర పార్టీ నాయకుడు ముందుకు వస్తున్నారని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండలం నేరేడగం గ్రామంలో యువకులు జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్ అద్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్ పి.నర్సిములు, బసవరాజ్, తమ్మప్ప, సిద్ధు, ఆనంద్,శ్రీకాంత్, నరేష్, తాయప్ప,పి.నరేష్, యం.నాగరాజ్, ఎం.గణేష్,బి మల్లేష్ లకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జనసేన పార్టీ అధినేత పవన్,ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కళ్యాణ్ ఆశయాలు నీతి నిజాయితీ నిబద్ధత ఆయన సేవాగుణం సమాజానికి మంచి చేయాలనే దృఢసంకల్పం నచ్చి పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా జనసేన పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. అనంతరం డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ జనసేన పార్టీ తెలంగాణలో కూడా శరవేగంగా పుంజుకొంటుంటుంది ముందు తెలంగాణలోనే జనసేన పార్టీ 2012 లో పురుడుపోసుకుంది జనసేన పార్టీ ఆంధ్ర వరకే పరిమితం కాదు ఈ రోజు తెలంగాణలో కూడా బలంగా ముందుకు వెళ్తుంది రాష్ట్ర వ్యాప్తంగా పవన్ కళ్యాణ్ అభిమానులు మెగా అభిమానులు విద్యావంతులు యువకులు మహిళలు పార్టీలకు అతీతంగా యువత పెద్ద ఎత్తున జనసేన పార్టీ వైపు చూస్తూంది జనసేన పార్టీ ఒక సరికొత్త రాజకీయ నాయకులను తయారు చేస్తుందన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపునిస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి స్థాయిలో పోటీ చేసి జనసేన పార్టీని తెలంగాణ రాష్ట్రంలోనీ ఉమ్మడి పాలమూరు జిల్లా నుండే బలోపేతం చేసేందుకు ఈ నియోజకవర్గ నుండి ముందుంటామన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసేందుకు పార్టీ ఆలోచన చేస్తుందన్నారు. అందుకే ఒక నీతి నిజాయితీ దేశ సేవ,ఎక్కడ సమస్య ఉన్న స్పందించి సహాయం చేసే మంచి మనసున్న ఒక గొప్ప దేశభక్తుడు మా పవన్ కళ్యాణ్ అని కావున ఈ రోజు జనసేన పార్టీ లో చేరి ఆయన అడుగుజాడల్లో నడవడం మాకెంతో గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు గౌడి బాల్ రెడ్డి,టేకులపల్లి భీమేష్,టేకులపల్లి అంజప్ప, ఎడివెల్లి శివప్రసాద్,కుమ్మరి పరుశురాం,ఉజ్జెల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఉల్లాస్ అడల్ట్ విద్యను సద్వినియోగం చేసుకోండి..



**దేవరకద్ర జులై 7 ప్రజా జ్యోతి** గ్రామాల్లో వయోజనులకు విద్యనందించేందుకు ఉల్లాస్ అడల్ట్ ఎడ్యుకేషన్ కార్యక్రమం అమలు చేస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ పి బలరాం తెలిపారు. సోమవారం దేవరకద్ర బాలుర పాఠశాల ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణలో వారు మాట్లాడారు. వయోజనులకు విద్యను అందించేందుకు ఉల్లాస యాప్ రూపొందించడం జరిగిందని యాప్ ను వినియోగించే వాలంటీర్లకు ఏదైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు వారికి సహకరించాల్సి ఉంటుందన్నారు. వంద శాతం అక్షరాస్యత లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నాగేంద్రమ్మ గోపనపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హక్ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మహిళా సమైక్య వివో ఏలు సి ఆర్ పి లు ఎమ్మార్సీ సిబ్బంది టీ చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నట్లు.. లేనట్లా..

**అయోమయంలో ప్రజలు..**



**దేవరకద్ర జులై 7 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థలు ఎన్నికలు ఉన్నట్ట.. లేనట్లా.. అని నాయకులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సెప్టెంబర్ 30 వరకు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని ఎన్నికల సంఘానికి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకుండా పోతున్నది. ఇంతకు స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయా లేదా అని తెలియక ప్రజలు అయోమయంలో పడుతున్నారు. ఒక పక్కన ఏమో బీసీల రిజర్వేషన్ పూర్తి కాకపోవడంతో ప్రభుత్వము ఎన్నికలు నిర్వహించరాదని ఉద్దేశంతోనే ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్రానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే హైదరాబాద్ కు వచ్చినప్పుడు ముఖ్యమంత్రితో మంత్రులతో వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల విషయమై చర్చించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అయితేనే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకు వెళ్లాలని సూచించినట్లు తెలిసింది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం కావడంతో గ్రామాలలో ఎక్కడ వేసిన అభివృద్ధి అక్కడే ఉన్నదని ప్రజలు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎంత త్వరగా నిర్వహిస్తే అంత మంచిగా ఉంటుందని ప్రజలు అంటున్నారు. మరోపక్కనేమో ప్రభుత్వము స్థానిక సంస్థల ఎన్నికల విషయమై ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. ఇంతకు ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అనేది త్వరలో తేలిపోతుందని నాయకులు అంటున్నారు. అంతవరకు వేచి చూద్దామని ప్రజలు అంటున్నారు.

## బస్వాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ..



**దేవరకద్ర 7 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ అధికారి రాము ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ముగ్గు వేసి భూమి పూజ చేశారు. లబ్ధిదారుల పేర్లు మాల భగవంతు అర్జున్ సత్యమ్మ ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బస్వాపూర్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. తదుపరి బస్వాపూర్ గ్రామం తరపున లబ్ధిదారులు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# దున్నేవాడికే భూమి కే టా యించాలి

**నియోజకవర్గ సిపిఐ నాయకులు బాలకిషన్..**




**దేవరకద్ర జూలై 7 ప్రజా జ్యోతి** దున్నే వాడికి భూమి కేటాయించాలని సిపిఐ పార్టీ నాయకులు బాలకిషన్ డిమాండ్ చేశారు. దేవరకద్ర నియోజక వర్గం పరిధిలో చిన్న చింత కుంట మండల పరిధిలోని నెల్లికొండి గ్రామం లో సోమవారం కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా సిపిఐ ఆరవ మహాసభ నిర్వహించారు. నెల్లికొండి గ్రామసభ కి నియోజకవర్గ సిపిఐ పార్టీ బి బాలకిషన్ ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. ఆయన ఆరవ మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ గడిచిన 100 సంవత్సరాల నుండి దున్నేవాడిదే భూమి అంటూ అలనాటి నైజాం పాలకుల వ్యతిరేక పోరాట ఫలిత సాయుధ రైతాంగ పోరాట ఫలిత త్యాగ మూర్తుల మరియు కష్టజీవుల శ్రమజీవుల ఆశ జ్యోతి ఈ ఎర్రజెండా అంటూ కొనియాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆవ భావాలు ప్రతి ఒక్క కష్టజీవి చిరు నవ్వులో వికసించే పువ్వు లాంటి చిన్నారి చిరునవ్వు లా ఎప్పుడు ఎర్రజెండా రెపరెప లాట రాజకీయ కుతంత్రాల మోసపూరిత రాజకీయ లబ్ధిదారుల కోసం ఆయా బలహీన వర్గాల ఆశాజ్యోతి అని చెప్పడానికి చాలా గర్వంగా ఉందని ప్రతి ఒక్క కమ్యూనిస్టు 1000 మంది తో సమానమని ఆయన అనడం జరిగింది. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి సత్యనారాయణ రెడ్డి, మాట్లాడుతూ శ్రమజీవుల కష్టఫలం వారి వేతనం పని గంటలు కమ్యూనిస్టు పార్టీ ఎలా వారికి అండగా నిల్చోనుండి వారికి ఎల్లవేళలా అండగా భారత కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని ఆయన సహివరంగా వివరించారు దేవరకద్ర నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధిలో తాను ఎప్పుడు ముందుండి తన వారికి ఎల్లవేళలా తోడుగా ఉంటూ పార్టీని అలాగే ప్రజా సంఘాలను అభివృద్ధిలో ముందు ఉంచడానికి తాను అహర్నిశలు కష్టపడతానని చెప్పడం జరిగింది. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు భార్గవి, మాట్లాడుతూ కార్మికులకు కర్షకులకు అండగా నిలబడే కమ్యూనిస్టు పార్టీ లో ప్రతి ఒక్కరూ లీనమై పార్టీని మునుముందుకు తీసుకు వెళ్లడానికి అహరిశలు శ్రమిస్తామని కలిసికట్టుగా పనిచేసి పార్టీ ని బలోపేతం చేసే దిశగా మేము అందరం కలిసి పని చేస్తామని తెలిపారు. ఆరో మహాసభకు ఈ కార్యక్రమంలో గండీడ్ మండలం కో కన్వీనర్ జి సుందర్ రాజ్ , సీపీ కుంట మండల కార్యదర్శి అమర జ్యోతి మరియు పార్టీ , ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ని కలిసిన బాసు హనుమంతు నాయుడు

*-స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి బాసు హనుమంతుకు కేటీఆర్ సూచన*



**గద్వాల(ప్రజా జ్యోతి) జూలై 07: సోమవారం** హైదరాబాద్ నందినగర్ లోని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసం నందు కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు కలవడం జరిగింది. అనంతరం కేటీఆర్ బాసు హనుమంతు నాయుడు తో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో స్థానిక సంస్థలు ఎన్నికలకు పార్టీ నాయకులను సిద్ధం చేయాలని సూచించారు. సమావేశం నిర్వహించి,మోసపూరితమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి,స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ నాయకులను అన్ని గ్రామాలలో గెలుపొందే విధంగా చూడాలని కేటీఆర్ బాస్ హనుమంతు నాయుడుకు తెలిపారు.

# బాధితులకు తక్షణ న్యాయం అందించడమే గ్రీవెన్స్ డే

**జిల్లా ఎస్పీ డి. జానకి**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 7:** ప్రజల సమస్యలకు చట్టపరమైన పరిష్కారాలు కల్పించేందుకు గ్రీవెన్స్ డే కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం ఓ విశ్వసనీయ వేదికగా మారుతుందని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పౌరుల నుండి మొత్తం 12 ఫిర్యాదులను స్వీకరించి అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును సవివరంగా పరిశీలించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను ఫోన్ లో సంప్రదించి బాధితుల సమస్యలను శరవేగంగా కొనసాగిస్తూ చట్టపరంగా పరిష్కరించాలని అన్నారు.పోలీస్ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి.ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను ప్రామాణికంగా స్వీకరించి అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధితులకు తక్షణ న్యాయం అందించాలన్నదే మా ఉద్దేశం అని తెలిపారు.ప్రతి ఫిర్యాదు ఆన్‌లైన్‌లో నమోదు చేయబడి వాటి పరిష్కార స్థితిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, ఫిర్యాదుదారులకు సమర్ధవంతమైన సేవలు అందించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తోందని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడానికి గ్రీవెన్స్ డే వేదికగానిలుస్తోందని వీలైనంత త్వరగా పరిష్కారం చూపించేందుకు పోలీస్ యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుదారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

:జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జులై07:**ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఆఫీసర్ లు మండలం లో మధ్యాన భోజనం తనకి చేయాలని సూచించారు. మండలం లో రివ్యూ నిర్వహించలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నర్వలో ఘనంగా పెద్ద పీర్ల పండుగ

నిమజ్జనానికి తరలిన పీర్లు



**నర్వ జులై 7 ( ప్రజా జ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో కులమతాలకతీతంగా జరిగే పెద్ద పీర్ల ఉత్సవాలు సోమవారం సాయంత్రానికి పగల్ సవారీగా ముగిశాయి , కులమతాలకతీతంగామతసామరస్యాల భేదం లేకుండా కొనసాగుతున్న మొహరం ఉత్సవాలు ఆదివారం అర్ధరాత్రి వరకు పీర్ల మసీదు ముందున్న అగ్నిగుండం చుట్టూ అలా ఆడుతూ మహిళలు వడ్డెమ్మలతో ఆలరింపజేశారు, గుండం చుట్టూ ఆటపాటలాడుతూ సోమవారం తెల్లవారుజామున పెద్ద పేరు గ్రామపురవీధుల గుండా సవారీ ఉత్సవాలు జరిగాయి, ఈ సందర్భంగా కాసింసాబ్ కథల్ షాప్ పేర్లను పీరును ఊరేగింపుగా గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ ఉత్సవాలను సవారి చేస్తూ సాయంత్రం పొద్దుపోయే వరకు సవారి ఉత్సవాలను నిర్వహించారు, భక్తులు పేరును దర్శించుకుని బిందెలతో నీళ్లను ధార పోసి దర్శించుకున్నారు, సాయంత్రం బురుజు గడ్డ కు
పెద్ద పేరు ముక్కులు తీర్చుకొని గ్రామ నడిబొడ్డున పెద్ద మసిది పేరు చిన్న మసీదు పీర్లు అలైబలై తీసుకొని సాయంత్రానికి పగలు సవారి అంగరంగ వైభవంగా జరిగాయి అనంతరం పీర్ల నిమజ్జనానికి నర్వ పెద్ద చెరువు కింద పీర్ల బాయిలో నిమజ్జనం చేశారు

# ఆదివాసుల సంక్షేమానికి.. ప్రత్యేక కృషి





గిరిజనుల ఇంటి కల నెరవేర్చిన ఇంద్రమ్మ ప్రభుత్వం

ఐటీడీఏ పరిధిలో 2156 ఇందిరమ్మ గృహాలు మంజూరు

గూడు పోయే.. చెంచులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

మాయ మాటలతో గత ప్రభుత్వం పదేళ్ల కాలం వెళ్లదీసింది

రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ఇందిరమ్మ గృహాలతో చెంచుల జీవితాల్లో వెలుగులు

ఎమ్మెల్యే వంశీకృష్ణ

సంక్షేమ పథకాలు అమల్లో తెలంగాణ అగ్రగామి

లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేసిన మంత్రులు, కలెక్టర్ఎమ్మెల్యేలు

**నాగర్ కర్నూల్ జులై 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** గిరిజనుల ఆదివాసుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందిరమ్మ పథకంతో చెంచు గిరిజనుల ఇంటి కల సాకారం చేసిన ప్రభుత్వం అని రాష్ట్ర రెవెన్యూ,, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలం కేంద్రంలో ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిగా శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కలెక్టర్ బదాబాద్ సంతోష్ తో కలిసి అచ్చంపేట, కొల్లాపూర్ నియోజక వర్గం లోని వివిధ పెంటలకు చెందిన 536 మంది చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ గృహ రాష్ట్రవ్యాప్తంగా చెంచు గిరినలకు అదనంగా 27 వేల ఇండ్లు పంపిణీ చేయనట్టు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ పథకంతో పేదల చెంచులు గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పేదల సొంతింటి కలను ఈ రాష్ట్రంలో నెరవేస్తామన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన చెంచులు దశాబ్దాల పాటు సొంత ఇండ్ల కు నోచుకోలేదని, గత ప్రభుత్వాల అసమర్థత వల్ల నోచుకోలేదని మంత్రి విమర్శించారు. ప్రతి సోమవారం ఇంద్రమ్మ ఇండ్ల బిల్లులు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మాది మాటల ప్రభుత్వం కాదని ఇది చేతల ప్రజా ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. ఇంద్రమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు కళ నేడు సొంతింటి కళా సహకారమైందని మంత్రి అన్నారు. కాగా గత ప్రభుత్వం దశాబ్దా కాలంలో ప్రజలకు ఎన్నో ఆశలు రేకించి, విస్మరించారని మంత్రి ఆరోపించారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో చెంచులకు ఒక ఇల్లు అయినా కట్టించారా అని సూటిగా చెంచులకు ప్రశ్నించగా... చెంచుల నుంచి ఒక్క ఇల్లు కూడా రాలే రాలే అని సమాధానం వచ్చింది. అదేవిధంగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల్ల అటవీ ప్రాంతం లోని చెంచు పెంటలో జీవిస్తున్న చెంచు ప్రజల కలలను సాకారం చేస్తూ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లమల్ల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి కృషితో పేద ప్రజల ఇంటి కళా సహకారమైందని వంశీకృష్ణ ఉద్ఘాటించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని చెంచులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు అవ్వడం ద్వారా వాళ్ల జీవితాల్లో నేడు వెలుగులు నిండాయని వంశీకృష్ణ పేర్కొన్నారు.అదేవిధంగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, గ్రంధాలయ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి అర్జీలను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలి

:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల జూలై07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.నేటి వరకు వివిధ శాఖలలో అర్జీలు అపరిష్కృతంగా ఉన్న వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రోని పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి



**ధన్వాడ జూలై 07 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మంత్రోన్ పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు,విద్యార్థులు డిమాండ్ చేశారు. మరికల్ మండల కేంద్రం నుంచి మంత్రోన్ పల్లి గ్రామానికి గత కొన్ని రోజుల నుంచి రావడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మరికల్ మండల కేంద్రం నుంచి మంత్రోన్ పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదని అన్నారు.కానీ ఇప్పుడు రావడం లేదని వ్యక్తం చేస్తున్నారు. నడక దారిలోనే రోజు 2.కిలోమీటర్లు గును ముక్ల గ్రామానికి స్కూల్ వెళ్ళవలసి వస్తుంది. వర్షం వస్తే తుడుచుకుంటూ వస్తున్నారు. కావున అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి విద్యార్థులకు, గ్రామ ప్రజలకు సౌకర్యార్థం కోసం వెంటనే బస్సును పునరుద్ధరించాలని మంత్రోన్ పల్లి గ్రామ ప్రజలు కోరారు. బస్సును పునరుద్ధరించని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని గ్రామ ప్రజలు,యువకులు విద్యార్థులు హెచ్చరించారు.

## గద్వాల జిల్లా లో హెూటల్స్ లో కనీస పరిశుభ్రత పాటించని హెూటల్ యజమాన్యాలు

**హెూటల్ యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి డాక్టర్ ప్రేమ్ కుమార్**



**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 07:**గద్వాల్ జిల్లాలో ఉన్న హెూటల్స్ అన్ని అపరిశుభ్రంగా ఉన్నాయి హెూటల్స్ లో తయారీ విధానం అపరిశుభ్రతతో కూడుకొని ఉన్నాయి. కనీస శుభ్రత పాటించడం లేదు,అపరిశు భ్ర పదార్థాలు తినడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు,ఫుడ్ కాంటమినేషన్ జరిగి తీవ్ర అనారోగ్యంకి ప్రజలు గురి అవుతున్నారాని సామజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ గద్వాల జిల్లా కలెక్టర్ బి,ఎం, సంతోష్ కి ప్రజావాణి ద్వారా తెలపడం జరిగింది.కలెక్టర్ కూడా స్పందిస్తూ దీనిపై ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ కు చెకింగ్ కి ఆదేశిస్తానని ఏ హెూటల్ లో అయినా ప్రాబ్లం ఉంటే కచ్చితంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ..



**దేవరకద్ర జులై 7 ప్రజా జ్యోతి** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా సోమవారము మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ నగర్లో జెండాను ఎగరవేశారు. తదుపరి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నయ్య రాజు బాలరాజు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒకరోజు పున శ్చరణ శిక్షణ కార్యక్రమము

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 07 జూలై (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య అధికారి గారి అధ్యక్షతన ఒకరోజు పునఃశ్చరణ శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే జయచంద్ర మోహన్ గారు మాట్లాడుతూ కొత్తగా నియామకమైన ఎం ఎల్ హెచ్ పి లు మరియు నర్సింగ్ ఆఫీసర్ల పరిచయ కార్యక్రమం తర్వాత వారు నిర్వహించే విధుల గురించి, జాతీయ కార్యక్రమాల గురించి, ప్రసవాల గురించి, ఎన్సీడీ కార్యక్రమాల గురించి ప్రజలతో ఏ విధంగా మసలుకోవాలని విషయాలు చెప్పడం జరిగింది. అలాగే ఈ సీజన్లో వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా టైఫాయిడ్ లాంటి వ్యాధులను అరికట్టాలి అంటే క్షేత్రస్థాయిలో సిబ్బంది సరైన విధంగా పనిచేసి ఫ్రైడే డ్రై డే యాక్టివిటీ , పరిసరాల పరిశుభ్రత అన్ని కూడా ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు తరచుగా సందర్శనలు చేస్తూ సరైన విధంగా జరుగుతుందా లేదా అని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఏ ఒక్క వ్యాధిగ్రస్తుడు గ్రామాల్లో రాకుండా ఆరోగ్య




అవగాహన సదస్సులు నిర్వహిస్తూ వారికి అవగాహన కల్పించాలని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డా .సత్య ప్రకాష్ రెడ్డి గారు, సబ్ యూనిట్ అధికారి అశోక్ కుమార్ గారు, ఎన్సిడి కోఆర్డినేటర్ విజయ్ కుమార్ గారు మరియు ఆరోగ్య కార్యకర్త గోవిందరావు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఆరోగ్య కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

ఆయిల్ ఫామ్ సాగు పంటలకు ప్రభుత్వం రాయితీ అందిస్తుంది

మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 7: మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు సోమవారం నాడు అవగాహన సదస్సు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పిఏ సిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటలకి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సబ్సిడీలనూ ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. చిన్న సన్నకారు రైతులకు 90 సబ్సిడీని అందిస్తుందని ఆయన తెలిపారు.ఎస్సీ. ఎస్టీ రైతులకి 100 సబ్సిడీతో పాటు డ్రిప్పు 90 శాతం సబ్సిడీతో ఆయిల్ ఫామ్ మొక్కలను ప్రభుత్వం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అందించడం జరుగుతుంది అన్నారు. ఎం జి ఎన్ ఆర్ ఈ ఎస్ కింద చిన్న సన్నకారు రైతులు జాబ్ కార్డు వున్నవారికి 100 శాతం సబ్సిడీ మొక్కలు డ్రిప్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకే ఆసక్తిగల రైతులు ఆయిల్ ఫామ్ తోటలు పెంచుకోవచ్చునని ఆయన



తెలిపారు.కార్యక్రమానికి మండల ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి స్వప్న ఆయిల్ ఫామ్ అధికారి శేఖర్ గండీడ్ ఏఈఓ సమత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగులకు బదిలీలతో కూడిన పదోన్నతులను చేపట్టండి

నాగర్ కర్నూల్ : జూలై 07(ప్రజా జ్యోతి నాగర్ కర్నూలు మండలంలో పలు పాఠశాల లో స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యు)సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రాష్ట్ర కార్యదర్శి కె.రమేష్, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మురళితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుమ్మెర లో వారు మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ నుండి ప్రధానోపాధ్యాయులకు, ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంట్లకు బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలు చేయకుండా పదోన్నతులు కల్పిస్తే సీనియర్



ఉపాధ్యాయులు నష్టపోతారని తెలిపారు. ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులు చెల్లించాలని కోరారు గత ఎనిమిది నెలల క్రితం సమగ్ర సర్వే చేసిన ఉపాధ్యాయులకు వెంటనే పారితోషకం చెల్లించాలని జిల్లా అధికారులను కోరినారు.సోమవారం నాగర్ కర్నూలు, కుమ్మెర, ఉయ్యాలవాడ, శ్రీపురం, తూడుకుర్తి గ్రామాలలోని ప్రాథమిక , ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్ రెడ్డి నాగర్ కర్నూల్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్. మధుసూదన్ రెడ్డి, పి. బాలస్వామిలు పాల్గొన్నారు.

## బిజెపి నేతలను అరెస్టు చేయడం ఆ ప్రజాస్వామి కం

బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు



నాగర్ కర్నూల్ జులై 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి) అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామానికి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులను అమ్రాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం ఇది ముమ్మాటికి ఆ ప్రజాస్వామి కం అని నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు ఆరోపించారు ఈ అక్రమ అరెస్టు కు నిరసనగా బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన ప్రజల గొంతుకై ప్రశ్నిస్తే అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. చెంచులకు సోదరులకు ఇచ్చే ఇండ్లలో కేంద్రం వాటా రాష్ట్రం వాటా ఎంతనో మంత్రి శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలకు తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు ఈ ఇండ్లలో పారదర్శకత ఉండాలని నిరుపేద కుటుంబాలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి అమ్రాబాద్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ జిల్లా నాయకులు నోముల శంకర్ గౌడ్ బాత్క అరవింద్ యాదవ్ నోముల అంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 8న, యూనియన్ జిల్లా నాలుగో మహాసభలు



నాగర్ కర్నూల్ : జూలై 07 ప్రజా జ్యోతి ఈనెల 8న,నాగర్ కర్నూల్ జిల్లా జర్నలిస్ట్ యూనియన్ నాలుగవ మహా సభలను జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులోగల రూబీ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోలి సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఉదయం : 10 గంటలకు మహాసభలు ప్రారంభమౌతాయని, మహాసభలకు మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారని పేర్కొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 31వ, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 7:** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం పలువురు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ప్రకాశం జిల్లా ఈదిమూడి గ్రామంలో1994 లో మొట్టమొదటిసారిగా దండోరా జండా ఆవిష్కరించి ఎస్సీలకు ఏ బి సి డి వర్గీకరణ జరగాలని ఎన్నో పోరాటాలు చేశారు. పేద ప్రజల వైద్యం కోసం ఆరోగ్యశ్రీని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించడం వికలాంగులకు పెన్షన్ పెంచడం వంటి వాటిలో అమలు చేయించి ప్రత్యేక ముద్ర వేసుకోవడం మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ అమలు కావడం ప్రపంచమంతా హర్షించదగ్గ విషయం ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కామి వెంకట్ రాములు కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ఎం. ఆశన్న, మండల మాజీ నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుముడాల చెన్నయ్య ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య గండేడ్ మండల టిఎమ్ఆర్పిఎస్ అధ్యక్షులు దస్తయ్య



రంగారెడ్డి పల్లి మాజీ ఎంపిటిసి కుందేటి కిష్టయ్య వెన్నచెడు మాజీ ఎంపిటిసి ఆశన్న గౌడ్ కొప్పుల శ్రీధర్ మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి జూలపల్లి వివేకానంద మండల ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి బాగయపల్లి శంకర్ ఉపాధ్యక్షులు నాగరాజు, రాము రావణ్ ధర్మ, మన్సూర్ పల్లి తిరుపతయ్య కొప్పుల సుదర్శన్, పిట్ల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కోట్యానాయక్ ఎమ్మార్పీఎస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కామి సంజీవ్, కర్రె బచ్చయ్య, అశోక్, గండీడ్ హస్నాబాద్ శ్రీనివాస్ వేపూరి కేశవులు హస్నాబాద్ ఎల్లయ్య నర్సింలు అయ్యి శ్రీనివాస్ పెంటయ్య కొప్పుల భీమయ్య, పెద్ద హనుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

– ప్రజావాణికి 104 ఫిర్యాదులు

**మహబూబ్ నగర్ జూలై 7 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 104 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లకు అర్జీలు సమర్పించారు. కాగా ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో వివిధ అంశాలపై సూచనలు చేశారు. వర్షాకాలంలో వన మహోత్సవం కార్యక్రమం లో బాగంగా మొక్కలు నాటేందుకు సంబంధిత అధికారులు నిర్ణయించిన లక్ష్యం మేరకు ఈ నెల 10వ తేదీ లోగా వంద శాతం గుంతలను తీసి సిద్ధంగా ఉంచాలని స్థానిక



సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించి నిర్దేశించిన యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను సమర్పించాలలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం జలాశయాని పెరుగుతున్న వరద ఉధృతి

**నాగర్ కర్నూల్ : జూలై 07 ప్రజా జ్యోతి** శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి పెరుగుతోంది జూరాల,సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1,75,265 క్యూసెక్కుల నీటి ప్రవాహం శ్రీ శైలం జలాషయానికి చేరుతోంది.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 880.40 అడుగులుగా ఉంది.కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేసి 59,239 క్యూసెక్కులను నీటిని నాగార్జున సాగర్ కు విడుదల చేస్తున్నామని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.



## అఖిల భారత క్షత్రియ మహాసభ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగ సునీతబాయి



**నాగర్ కర్నూల్ జూలై 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అఖిల భారత క్షత్రియ మహాసభ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగ నల్లమల ప్రాంతానికి చెందిన రాజపుత్ర సునీతబాయి ఎంపిక అయినట్లుగా సోమవారం నియామకపు పత్రం పంపించారని సునీత బాయ్ పేర్కొన్నారు. సునీతబాయి ఎన్నో ఏండ్లుగా ఈ ప్రాంతంలో ఎన్నో సేవలను అందజేస్తున్నారు. ఆమె అంజనీమాత సేవాసమితి అధ్యక్షులుగా కొనసాగుతూ ఈ ప్రాంతంలో సామాజిక కార్యక్రమాలలో చాలా చురుకుగా పనిచేస్తున్నారు. గతంలో వల్లూరు ఫౌండేషన్ వారిచే బంగారు నంది అవార్డు కూడా అందుకున్నారు. వారి నియామకం పట్ల అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న రాజ్ పుత్ర సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సునీతబాయి మాట్లాడుతూ బడుగు వర్గానికి చెందిన రాజపుత్ర బిడ్డనైన నేను సామాజికంగా రాజకీయంగా వెనుకబాటుకు గురైన రాజపుత్రుల ఆత్మగౌరవం మరియు అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. నాకు ఈ అవకాశం కల్పించిన అఖిల భారత క్షత్రియ మహాసభ అధ్యక్షుడు రాజా మనివేంద్ర సింగ్ మరియు అఖిల భారత క్షత్రియ మహాసభ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ఇందు తోమర్ , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఇటిక్యాల ఎమ్మార్వో ఆఫీస్ లో రేషన్ కార్డులో పేర్లు తొలగింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

**ప్రజలు అధికారులకు ఫోన్ చేసి మా పేర్లు తొలగించారా అని అడగదానికి ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తడం లేదు**

**ఎమ్మార్వో ఆఫీస్ లో కింది స్థాయి అధికారులు రేషన్ కార్డుల ఫైల్స్ ఎమ్మార్వో దగ్గరికి తీసుకుపోని వైనం**

**అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలంటున్న ఆయా గ్రామ ప్రజలు**

**రేషన్ కార్డులో పేర్లు తొలగించడానికి నెలలు గడుస్తున్న కూడ పట్టించుకోని అధికారులు**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండల రెవెన్యూ ఆఫీసులో రేషన్ కార్డు దారులకు తప్పని తిప్పలు,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులో ఎక్కువ కుటుంబ సభ్యులు వారి యొక్క పేర్లు తొలగించుకొని కొత్తవిగా పెట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతిస్తే. పాత రేషన్ కార్డులో పేర్లు తొలగించుకోవడానికి అప్లికేషన్ చేసి మండల ఆఫీసులో అధికారులకు ఇచ్చి వస్తే నెలలు గడుస్తున్న కూడా పేర్లు తొలగించని అధికారులు. రేషన్ కార్డు ఒకటే కాదు ఫ్యామిలీ సర్టిఫికెట్ విషయంలో గాని క్యాస్ట్, ఇన్కమ్,విషయంలో గానీ అప్లికేషన్ చేసి ఇచ్చోచ్చిన తర్వాత కొందరు అధికారులకు ఫోన్ చేసి మా పేర్లు తొలగించారా అని అడుగుదామంటే ఫోన్లు ఎత్తడం లేదు,మేం పెట్టిన అప్లికేషన్ పని అయిందా అని అడుగుదామంటే ఫోన్లు ఎన్నిసార్లు చేసినా ఎత్తడం లేదు,ఒక్కొక్క సమయంలో ఎమ్మార్వో,ఆర్ఐలు ఫోన్ ఎత్తుతారు ఒకవేళ వారు ఎత్తకున్న తర్వాత కైనా తిరిగి ఫోన్ చేస్తారు,కానీ కింది స్థాయి అధికారులు ఎందుకు ఫోన్ ఎత్తడం లేదు పై అధికారులు కిందిస్థాయి అధికారులకు ఈ పని చేయండి అని చెప్పితే కూడా చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కిందిస్థాయి అధికారులు